# బహుమానం

పూర్వం మగధ దేశంలో మణిమంతుడనే గొప్ప ధనవంతుడుండేవాడు యౌవనంలో అతను చేయని వ్యాపారంలేదు. ఎంత ధనం సంపాదించాడో అతనికే లెక్క తెలియనంత ధనం కూడబెట్టాడు.

అతనికి వృద్ధాప్యం వచ్చింది! ఆణిముత్యాల్లాంటి ముగ్గురు కుమారులున్నా రతనికి! ముగ్గురూ యుక్తవయస్కులయారు! ముగ్గురికీ వ్యాపార సరళులు ఏనాడో నేర్పించాడు మణిమంతుడు! ఇక మిగిలిందల్లా వారిని వ్యాపారంలో ప్రవేశింపజేయడమే!

మణిమంతునివద్ద ఒక అమూల్య వజ్రపు టుంగరం వుంది! అలాంటి వుంగరం మగధదేశం యావత్తూ గాలించినా దొరకదు! అది ఎంత విలువ చేస్తుందో ఎవరూ ఖరీదు కట్టి చెప్పలేకపోయారు! చివరకలాంటి వుంగరం రాజుగారికూడా లేదంటే అతిశయోక్తి కాదు. మణిమంతుడు సముద్రవ్యాపారం చేసేటప్పుడు, రత్నాల దీవిరాజు దానిని మణిమంతునకు బహూకరించాడు.

ఒకనాడు మణిమంతుడు ముగ్గురు కుమారులను పిలిచి యిలా అన్నాడు:

“నాయనలారా! నేనెంత కాలమో జీవించను! వృద్ధాప్యం పైబడుతూ వుంది. నా అనంతరం, నాయంతటివారై వ్యాపారాన్ని వృద్ధిచేయండి! మీకు నేర్పవలసిన

**శింగంపల్లి అప్పారావు**

వ్యాపార మెలికలు లేవు! కాబట్టి యీరోజునే మీరు వ్యాపారానికి సిద్ధంకండి! కావలసిన ఏర్పాట్లతో వెళ్లి నెలరోజులకల్లా తిరుగు ప్రయాణం కట్టి వూరు చేరుకోవాలి! ఎవరెంత లాభం సంపాదిస్తారో చూడాలి!”

తండ్రి వ్యాపారానికి సిద్ధం కండనగానే ముగ్గురు యువకులూ సంబరపడ్డారు.

“ఇంకొక సంగతి! యీ నెల రోజుల్లో ఎవరైతే అద్భుత ఘన కార్యం చేస్తారో వారికి నా అమూల్య వజ్రపుటుంగరం బహూకరిస్తాను!” అన్నాడు మణిమంతుడు.

ముగ్గురూ సంతోషిస్తూ కావలసినంత ధనం గ్రహించి మూడు దిక్కులా ఆనాడే వ్యాపారానికి బయలుదేరి వెళ్ళారు!

నెలరోజులు యిట్టే గడిచిపోయాయి...ఒకరోజు యించుమించుగా ముగ్గు రన్నదమ్ములూ స్వగృహం చేరుకున్నారు!

వారు చేసిన వ్యాపారం, వ్యాపారం చేసిన విధానం, ఎంతెంత లాభాలు గడించిందీ వివరించారు!

అది వినగానే మణిమంతుడు, తన కుమారులు ప్రయోజకులై తన పేరు, వ్యాపారం నిలబెడతారని ఎంతో సంతోషించాడు!

ఆ తరువాత ముగ్గురినీ దగ్గరకు పిలిచి “మీరీ నెలదినాల్లో చేసిన అత్యంత, అద్భుత ఘన కార్యమేమిటి!” అని అడిగాడు.

మొదటివాడిలా చెప్పాడు!

“నేను ప్రయాణం చేస్తూ ఒక వూరు చేరుకున్నాను. అక్కడ వ్యాపారం చేస్తుండగా, ఒకనాడు నావద్ద కొక అపరిచిత వ్యక్తి వచ్చి, తనవద్దనున్న రెండులక్షల మాడలను నావద్ద దాయబెట్టి, రేపువచ్చి తీసుకువెళ్తానని చెప్పి వెళ్లిపోయాడు ...కాని రాలేదు. ఆ డబ్బు నేను వ్యాపారంలో వినియోగించాను.


## రు. 5 లకు పార్కర్ కలము

ప్రపంచ ప్రసిద్ధిపొందిన పార్కర్ ఫౌంటెన్ కలము రు. 5/-లకు ఎక్కడైనా పొందగలరా? లేదు. ఎక్కడా లభ్యంకాదు. అయితే, మా విశేష తయారీ ఫౌంటెన్ కలముల అమ్మకమును జోరుగా సాగటానికిగాను, 1,000 “పార్కర్ జూనియర్ టైప్” సరికొత్తరకం ఫౌంటెన్ కలములను, ఒక్కొక్కటి రు 5/-ల ధరకు, యివ్వతలచి యున్నాము. మీరు యీ అవకాశాన్ని వదులుకోకుండా వినియోగింపతలచుకొంటే, నేడే ఆర్డరు చేయండి.

ప్యాకింగు, పోస్టేజి రు. 1/4 అదనంగా అవుతుంది.

షరా:—ఏ స్కీము క్రింద ఈ ఏర్పాటు జరగటం లేదు.

ఆర్డరు చేరిన వెంటనే కలము సప్లయి చేయబడును.

JOLLISONS - Post Box No 1044. Delhi (P)

## ★ బహుమానం ★


పదిహేను రోజుల అనంతరం అతను నాకు కనిపించాడు. వెంటనే అతని రెండులక్షల మాడలూ...నేను పదిహేను రోజులూ డబ్బు వాడుకున్నందుకుగాను, వడ్డీ కూడ యిచ్చి పంపించివేశాను !...నిజంగా నేను చేసింది ఘనమైన కార్యం! అతను డబ్బు యిచ్చినపుడు నేను దానిని అపహరించవచ్చు! అడిగేవాడెవడూ లేడు! నన్నెవరూ శిక్షించలేరు! కాని అలా చేయలేదు! పైగా వడ్డీతోకూడ అతని డబ్బు భద్రంగా ముట్టచెప్పాను! దీనికన్నా గొప్ప కార్యమేముంటుంది నాన్నా!" అని ముగించాడు.

మణిమంతుడు పెద్దవాడి వంక చూసి చిరునవ్వు నవ్వి యిలా అన్నాడు:

"నీవు చేసింది ఏమంత గొప్ప కార్యం కాదు! నలుగురూ నడిచే పద్ధతిలో నడిచి మంచివాడివనిపించుకున్నావ్! ఆ ధనాన్ని అపహరించ తలచుకుంటే నీవు మానవుల్లో జమకాదగినవాడవు కావు! నీవు చేసిన కార్యానికి వుంగరం సంపాదించే అర్హత లేదు!!

రెండవవాడిలా చెప్పాడు:

"నేను సముద్రంమీద ప్రయాణం చేస్తున్నాను. ప్రయాణీకులమంతా ఓడ పై భాగంమీద చల్లగాలికి తిరుగులాడుతున్నాం! కాని





అనాసిన్
నాలుగు
మందులయొక్క
ఒక వైజ్ఞానిక మిశ్రమము.

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, వన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును.

1. క్వినైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది. జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫేన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధా నివారిణి జ్వర నివారిణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు లేక కడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, వన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.




లక్షలాది మందికి బాధావిముక్తిని కలగించును


యింతలో ఒక కుఱ్ఱవాడు కాలు జారి ఓడమీాదనుంచి సముద్రం లోనికి పడిపోయాడు...ఓడంతా గగ్గోలు పడిపోయింది! అంతా అలా ఱ్ఱమాన్పడి చూస్తూ వుండిపోయారు. నేను వెంటనే ఆలస్యం చేయకుండా, సముద్రంలోనికి దూకేశాను. ఉక్కిరి బిక్కిరౌతున్న కుఱ్ఱవాడిని పైకెత్తి, అతి ప్రయాసమీాద ఓడ చేర్చాను. ఓడలో వున్నవారంతా నన్నెంతగానో కొనియాడారు. చాలామంది నా ధైర్య సాహసాలకు బహుమతులు కూడా యిచ్చారు. నిజంగా నేను చేసింది ఘనకార్యం! ఎవడూ తన ప్రాణాన్ని యింకొకరికోసం త్యాగం చేయడు!"

మణిమంతుడు సంతోషంతో "నాయనా! నీవు చేసింది నిజంగా మెచ్చుకోదగిన సాహసకార్యం! ఇతర ప్రాణి రక్షణకోసం, నీ ప్రాణ త్యాగానికి పూనుకోవడం...నిజంగా నేను ఆనందపడుతున్నాను! కాని అది అద్భుతకార్యం కానేరదు! ఒక ప్రాణి బాధపడుతుంటే రక్షించడం, మానవత్వాన్ని నిరూపిస్తుంది! నీవు సరియైన మానవుడవని పించుకున్నావు అంతే? బహుమానం పొందే అర్హతలేదు?" అన్నాడు.

తరవాత మూడవవాడు తన కథ చెప్పాడు.

"ఒకనాడు నేను కాలినడకన బయలుదేరాను! చివరకొక లోయ చేరుకున్నాను. అక్కడొక ఉన్నత ప్రదేశం వున్నది. అక్కడొక గొఱ్ఱెల మంద మేస్తూ కనిపించింది. ఒకతను పడుకొని నిద్ర పోతున్నాడు. క్రిందినుంచి చూశాను. అది చాలా అపాయకరమైన ప్రదేశం! అతను ఏమాత్రం యిటు తిరిగినా, అమాంతం అక్కడనుంచి దొర్లుకుంటూ వచ్చి క్రింది లోయలో పడిపోతాడు! వెంటనే, నేను ఆలస్యంచేయకుండా శ్రమపడి పైకి వెళ్లాను. కానీ తీరా చూద్దును గదా! అతను నా బద్ధశత్రువు! ఎన్నిసార్లో నాకు అపకారం చేశాడు! ఒకసారి నన్ను చంపుదామని కత్తితో పొడిచాడు కూడాను! దైవకృపవల్ల తప్పించుకోగలిగాను! అలాంటివాడని ... కాని నా మనసు దయతో నిండిపోయింది. వెంటనే అతన్ని సమీాపించి మెల్లగా తట్టి లేపాను. అతను ఉలిక్కిపడి లేచి నన్ను చూసి భయపడిపోయాడు! నేనేమీా చేయనని, అపాయాన్ని వివరించి, జాగ్రతగా వుండమని చెప్పి క్రిందికి దిగి వచ్చేశాను" అన్నాడు మూడవవాడు!

మణిమంతుడు ఆనందంతో లేచి వచ్చి మూడవవానిని కావలించుకొని "నీవు చేసింది నిజంగా అద్భుత

# ఎవరు తక్కువ ఎవరు ఎక్కువ

రామునాయుడు రంగారాయపురానికి మునసబు. గ్రామస్థులందరికీ అతనంటే ఎంతో గౌరవం. అధికారి కదా అని ముందొకమాట, వెనకొకమాట అనిపించుకొనే ప్రవర్తన కాదు, రామునాయుడుది. రంగారాయపురంలో పూర్వం లెప్పుడో కట్టిన దేవాలయం పాడుపడింది. రామునాయుడు గ్రామాధికారం చేపట్టినప్పటి నుండి అనుకుంటున్నాడు, దేవాలయాన్ని ఎలాగైనా బాగు చేయించాలని. ఒక రాత్రి అందరూ భోజనాలు చేశాక పెద్ద మర్రి క్రింద సమావేశ మయ్యారు. గ్రామంలోని దేవాలయం బాగు చేయించగలందులకు గల అవసరాన్ని రామునాయుడు అందరికీ తెలియజెప్పేడు. తాహతుకు తగి

## నేమాని వీరభద్రరావు

నంత విరాళం యివ్వవలసినదిగా అందరినీ కోరాడు. వెంటనే మునసబు రామునాయుడు, కరణం వెంకోబరావు, గ్రామంలో పెద్దనిపించుకుంటూన్న నరసునాయుడు యీ కార్యం నడిపించవలసినదిగా నిశ్చయింపబడింది.

మరుచటి దినం వుదయాన్నే రామునాయుడు మొదలైన వారు గ్రామంలో మోతుబరైన కన్నమనాయుడు యింటికి వెళ్లేరు:

"మీ విరాళం అందరికీ ఆదర్శప్రాయంగా వుండాలి" అన్నారు.

"నేను ముందు అనుకున్నట్టుగానే రు 500/- లు యిస్తున్నాను" అని సొమ్ము రామునాయుడు చేతిలో పెట్టేడు నరసునాయుడు.

తరువాత యువకుడు, ఉత్సాహవంతుడు, ఆస్తిపరుడు అయిన రాజారెడ్డి యింటికి వెళ్లేరు: రాజారెడ్డి ఎంతో మర్యాద చేసి రామునాయుడు చేతిలో వెయ్యి రూపాయిలు వుంచేడు.

రామునాయుడు తానుతలపెట్టిన కార్యం సఫలమవబోతూందని మనసులో సంతోషించేడు.

మరుచటి దినంనుంచి విరాళాలు చురుకుగా వసూలు అవడం మొదలు పెట్టేయి. రు. 5/- లు యిచ్చిన వారు కూడా చాలామంది వున్నారు. ఏ ఒక్క యింటికీకూడా దేవాలయ నిర్మాణంలో భాగం వుండకుండా వుండరాదని రామునాయుడి కోరిక. కడు బీద వాళ్ల యింటికికూడా వెళ్ళి వచ్చేరు.

రంగారాయపురంలో అచ్చమ్మ అని ఒక బీదరాలుంది. ఆమెకు భర్త పోయేడు. సంతానం ముగ్గురు పసిపిల్లలను ఆమె పోషించాలి. రోజూ కష్టపడి ఎనిమిదణాలు తెచ్చుకుంటూ, ఏదో గంజికాచి పిల్లలూ తనూ బ్రతుకుతున్నారు. రామునాయుడు అనుకున్న ప్రకారం అచ్చమ్మ దగ్గరకు కూడా విరాళానికి వచ్చేడు. ఆమె వుండే యిల్లు ఆమె పిల్లల పరిస్థితి చూచి రామునాయుడికి జాలికలిగింది. ఆమెను విరాళం యిమ్మని అడగడమే అతనికి ప్రాణాంతకమైంది. కాని పద్ధతి ప్రకారం అడిగేడు.

"అయ్యా, యీ దినం ఎనిమిదణాల కూలి సంపాదించేను. యీ సొమ్ము దేవాలయ కట్టడంలో వుపయోగ పడాలి." అని అచ్చమ్మ రామునాయుడికి యిచ్చింది.

"అచ్చమ్మా, యీ పూట భోజనం

## బహుమానం

కార్యం! అతను నీకు అపకారి! అక్కడనుంచి అతన్ని క్రిందికి త్రోసి, నీపగ సాధించుకోగలవు! కాని, అలా చేయకుండా అతన్ని అపాయాన్నుంచి కాపాడగలిగావు! ఎవరైతే మనసులోని, నిష్కల్మషాన్ని ప్రకటించి శత్రువుని సైతం ప్రాణాపాయాన్నుంచి రక్షించగలరో, వారు నిజంగా మానవోత్తములు! బహుమానానికి నీవే అర్హుడవు!" అన్నాడు.

తమ్ముడు బహుమానం పొందాడన్న యీర్ష్య లేకుండా, అంతటి ఘనకార్యం చేసినందుకు పెద్దవాళ్ళిద్దరూ ఎంతో సంతోషపడి, తమ్ముడ్ని ఎంతగానో మెచ్చుకున్నారు.

మణిమంతుని అనంతరం, ముగ్గురూ వ్యాపారం చేసి, ఎంతో కీర్తిని గడించారు! ★